# ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1953 సం॥ ఫిబ్రవరినెల 1-వ తేదీ ఆదివారము





ఇటీవల అలంపురంలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్ సమావేశంలో ఒకదృశ్యం శ్రీయుగులు డాక్టర్ రాధాకృష్ణన్, కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి దేవులపల్లి రామానుజరావు కొండా వెంకటరంగారెడ్డి, వల్లూరి బసవరాజు జి యస్ షేల్కాటి, యం చిన్నారెడ్డి, పులిజాల హనుమంతరావు, మూడుపాటి హనుమంతరావు పంతులుగార్లు చిత్రంలో కనుపించుచున్నారు

కథానిక

# గాలిమేడ

శ్రీ పెండెం సూర్యనారాయణరావు

## 1

'క్రిష్ణా ఫిలింసు లిమిటెడ్' అనే బోర్డు కనబడగానే నా మనస్సుపొంగిన, ఆనందవికాసాలకు అంతులేదు లక్షుటన్నులభారం నా తలమీదినుంచి అమాంతంగా క్రిందికి దించినట్లయింది తిన్నగా అడుగులేస్తూ వరండాలోకి ప్రవేశించాను అది ఫిలింకంపెనీ అనడంకంటే చిన్న స్టూడియో అనడం మంచిది అంత దర్జాగా అలంకరింపబడివుంది నాకిట్లా కూచున్న జవాను నన్ను చూడ్డంతోనే లేచి నిలబడ్డాడు

"దీనికి మేనేజరు ఎవరు?" అని అతన్ని ప్రశ్నించాను

"అనుగో! ఆ ప్రక్క గదిలో వున్నారు" అని విధేయతగానే సమాధానం యిచ్చాడు

అడుగులు గట్టిగానేవేస్తే, శేల పరచిన తివాచీ మూసివేయడం దేనో నే భయంతో పిల్లిలాగా నిశ్శబ్దంగా నడిచాను ఆ గదిముందు 'మేనేజరు అని చిన్న బోర్డుకూడ వుంది గదిలోకి ప్రవేశించడంతోనే మేజా ముందు కూచొని వ్రాసుకుంటున్న మేనేజరు, తల పైకెత్తి నన్ను ఎగాదిగాచూచి, 'ఇలారండి' అని ఒక పేముకుర్చీ చూపించాడు తిన్నగా ఆ పేముకుర్చీలో కూచున్నాను పైన ఎలెక్ట్రిక్ పంకా గిర్రున తిరుగుతూవుంది నా హృదయంలోని కోరికలు రెపరెపలాడుతూ వున్నాయి

"తమ దేవూరు? ఏంపనిమీద వచ్చారు?" అని సాధారణంగా నన్ను ప్రశ్నించాడు

"ప్రస్తుతం కొంతకాలం నుంచి యిక్కడే వుంటున్నాను తమ దర్శనం చేసుకొని వెడదామని వచ్చాను' అని మనవిచేశాను

"ఫిలింకంపెనీకి రావడం సామాన్యులకు వీలుకాదు ఊరకరారు మహాత్ములని వుంటిగనక, ఏదో పనిమీద వచ్చి వుంటారు" అన్నాడు ఆయన ఎంతో స్వతంత్రంగా

"నిజమే తాము సెలవిచ్చినట్టు పని మీదే వచ్చాను"

"తమ వుద్యోగం?"

ఈ మాటకు, తటాలున సమాధానం చెప్పలేక అయోమయావస్థలోపడ్డాను ఇంతలో కాఫీకప్పులతెచ్చి బల్లమీద ప్రత్యక్షమైనాయి ఇద్దరం కాఫీ సేవించి, చెరోసిగరెట్టు వెలిగించాము

"తమరు రావడానికి కారణం చెప్పలేదు?" అని మళ్లా ఆయన ప్రశ్నించాడు.

చల్లకువచ్చి ముంతదాచట మెందుకని గత నా ఎందవర్ష దారిద్ర్య ప్రణాళికను క్లుప్తంగా వర్ణించాను

"అలాగైతే తమరు వ్రాసిన నాటకం వగైరాలు తీసుకరండి మొదట మీ నాటకమే ఫిలింతీస్తాం చిత్రనిర్మాణానికి అనుకూలంగా వీరియా వ్రాయవలసివుంటుంది అవన్నీ సలహా యిస్తాం డైరెక్టరుగారుకూడా మూడు నాలుగంటలకు వస్తారు మీబోటి పేదరచయితల్ని ఆదరించి, లోకంలో మంచి స్థానం చేకూర్చడమే మా ప్రధానాశయం మీరు అప్రయత్నంగా మాకు దొరకడం, మా కంపెనీ ఏర్పడిన వేళా విశేషమే"అని నన్ను స్తోత్రించేశాడు

ఆయనమాటలు వింటూంటే నా తలిని తాండాకారానికి భానూదయం అవుతున్నట్లుగా వూహించుకున్నాను

"పరే అలాగేవస్తాను" అని నమస్కారంచేసి లైబ్రరీకి

"సాయంత్రం మూడు గంటలు' నా హృదయ కుహరంలో ప్రతిధ్వనిస్తూనే డైరెక్టరుగారు ఎలాగుంటారోవారితో సంభాషణ ఎలా చెయ్యాలో రిహార్సలు వేసుకుంటూ నడుస్తున్నాను కాఫీహోటరు ఉదయాన్నే టేబులూ వేసుకున్న రెండణాలు మిగిలిపోయాయి ఒక అణాకు పేనూ పేక్లెటు, మరో అణాకు పబ్బుముక్క కొన్నాను

సూర్యుడు నడినెత్తికి వొచ్చాడు, తారురోడ్డుమీద కాళ్ళు చురుకుమంటున్నాయి అడ్డరైనుల, నిలువురైనుల క్రాసు చేస్తూ యింటికి చేరుకున్నాను

భోజనానంతరం - నాకిట్లో పంపుదగ్గర కొక్కా, ఖోవతి పబ్బుతో శుభ్రంగా ఉతుక్కున్నాను అవి ఆరేలోగా గడ్డం నున్నగాచేశాను అప్పటికి ప్రక్కయింటి గడియారం రెండు గంటలు కొట్టింది కొన్ని గేయాలు, కథానికలు, నాటికలు, (యింతకుముందు పత్రికల్లో ముద్రించినవి) పంచిలో భద్రంచేశాను అముద్రితాలైన నాటకం, నవల మరోజారి పేజీలు త్రిప్పి పంచిలో పెట్టుకున్నాను

పంపుదగ్గర స్వంత చాకిరేవులో శుభ్రంచేసిన లాల్చీ, ఖోవతీ ధరించాను కవికుమారుడి వేషంలో - కాబోయే ఫిలింరచయితగా వూహించుకుంటూ - నాలుగైదు సార్లు కనుచూచుకొని రైలు దేరాను దారిలో స్నేహితులుకనబడి, 'ఎక్కడికంటే అవసరమని అడ్డదారులల్లో ఎకా ఎకి ఫిలింకంపెనీకి చేరుకున్నాను

మ్యూజియంహాల్లో గుండ్రని మేజాచుట్టూ మేము కుర్చీలు వున్నాయి వటిమీద నలుగురు క్రొత్త వ్యక్తులు ఆసీనులై, మేనేజరుగారి నిద్ధశిలవుతీసుకొని, నా అదృష్ట దేవత నారాధించుకుంటూ గృహానికి చేరుకున్నాను

## 2

ఉదయం ఏడుగంటలకు నిత్యకృత్యాలు ముగించుకొని ఫిలింకంపెనీకి వచ్చాను మేనేజరుగారు ప్రత్యేకంగా నాకొక గది ఏర్పాటు చేశారు కాగితాలు, కలాలు వగయిరా వ్రాతపరికరాన్నీ డ్రాయరులో నిద్దపరిచారు అవసరమైన సేవకుడి అంతా నాకే వొప్పగించాడు వారంరోజుల్లో వ్రాతపని పూర్తి అయిపోయింది యాక్టర్లను బుక్ చెయ్యడానికి పలిన డైరెక్టరు యింకా రాలేదు మేనేజరు స్టూడియో మూట్లాడి వస్తానని ప్రయాణమై వెళ్లారు అక్కడికో నాతో మాత్రం చెప్పలేదు టపాలు వగయిరా యావత్తు చాకిరప్పగించాడు ప్రతిదినం టపాలో యాక్టర్ల ఫోటోలు వొస్తూవున్నాయి వాటిని చూచి తృప్తిపొందాం ఇల్లు చేరం-ఇది నా ఉద్యోగం సెలరోజులు గడిచాయి

ఒక నాడు, యథాప్రకారంగా నే ఏడుగంటలకు కంపెనీకి వెళ్లాను నాకిట్లో రెండు క్రొత్త న్యూమోడల్ మోటారుకార్లు నిలబడ్డాయి లోపల డైరెక్టరు, మేనేజరు, మరికొందరు క్రొత్తవ్యక్తులుమాట్లాడుకుంటూవున్నారు నన్ను చూడ్డంతోనే, డైరెక్టరుగారు, "కవిగారూ! తమరు చాలా శ్రమపడివుంటారు ఈమధ్య రోజుల్లో చాలా అనుభవం గడించివుంటారు శ్రమ ఫలితానికి వొస్తుంది" అని ఓదార్పుమాటలు పలికారు

"చిత్రం, తమ దయ;" అని నమస్కరించాను

తమరు స్వగ్రామానికి వెళ్లి ప్రయాణానికి సిద్ధంగారండి మకాము బొంబాయిలో వేస్తాను ఫిలిం పూర్తికాని దే తిరిగి రావడానికి వీలుండదు అన్ని పనులూ అక్కడే జరుపుకుంటాము యాక్టర్లంతా అక్కడికే వొస్తారు ఆదివారంఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాలి మీరు వ్రాసిన కాగితాలు, పుస్తకాలు, అన్నీ మేనేజరుగారి పరంగా అప్పగించి వెళ్లండి" అని కారులో ఎక్కి వెళిపోయారు మేనేజరు మాత్రం కుర్చీని అంటిపెట్టుకున్నాడు నా గదిలోకి వెళ్లి డ్రాయరులో వున్న పరంజామా అంతా మేనేజరుకు అప్పగింత పెట్టాను

ప్రయాణానికి కొంత డబ్బు కావలసివుంది ఈ సెలరోజుల్లో కానీ ముట్టలేదు అందువల్ల మేనేజరుగారిని కొంతడబ్బు అడిగాను "చెక్కుపుస్తకం డైరెక్టరుగారివద్ద వుంది వారు వున్నప్పుడు అడిగితే అడ్వాన్సుగా యిచ్చారే! మీరు రాగానే మొత్తంగా యిస్తాను వెళ్లండి!" అని సమాధానం చెప్పాడు

ఈ సలహాకూడా అమూల్యంగా తోచింది చెక్కు అంటే సాధారణంగా పెద్దమొత్తంతోనే వుంటుంది గనుక చిల్లరగాపుచ్చుకోడంకంటే చెక్కుద్వారానే మంచిదని తోచింది అప్పులో మరొకఅప్పు-అని మనస్సుకు సమాధానం చెప్పుకున్నాను

నా జీవితానికి అనంతపాగర మధ్యంలో-తుపాను భీభత్సాలకు తలక్రిందులౌతూ-సుడిగుండాల్లో చిక్కుకున్నతరుణంలో; ఇలాంటి సదవకాశం దొరకడం అదృష్టదేవత నన్ను అదుంతింగా తన లాలనెప్పుమీదికి లాకున్నట్టుగావుంది

ప్రస్తుతం క్షణంతీరిక, నమ్మకీ ఆదాయంలేకపోవడంచేత, భార్యను, ఏకాదశీవ్రతాలు మూర్చించే నిమిత్తం పుటింటికిపంపి రెండువారాలైంది పిల్లాపీచూ ఏర్పడకపోవడం పూర్వపుణ్య సుకృతంగావుంది అప్పటి పరిస్థితుల్లో అద్దెకొంప కాళీచేయాలంటే పదిరూపాయలు బాడుగబాకీ చెల్లించవలసివుంది ముంచిరోజులు కనుచూపుమేరలోవున్నాయిగనుక, రెండో కంటికి తెలీకుండా, పాత్రికాపాలగిరితో తంటాలుపడి పూర్తిగా బాకీ చెల్లించాను మిగతాసామాను ఎద్దుకొని స్వగ్రామానికి చేరాను

"ఇక మనవాడు క్రిందనడుస్తాడటరా?"

"అప్పుడే డైరెక్టరుకళ అవతరించిందిరో?"

"మన కవిగారి రొమైముక్క ఎగిరి చేతిలోపడ్డది"

"మనం పనికొస్తామ్రటా? ఇక తారల్లోనే మనవాడు"

ఇలా స్తుతిపాఠాలు వ్యంగ్యంగా వల్లెవేస్తున్నారు నా మిత్రులు "ఏదో అతని అదృష్టం పెట్టుకొచ్చింది కపాలం గట్టెక్కాయి మనవాడు ఉన్నతస్థానం అందుకుంటున్నాడు కనుక ఏమ్మానించి పంపిదాం-" అని తీర్మానం చేసుకున్నారు

మా మిత్రులు చక్కగా చదువుకున్నవాళ్లు కొందరు ఎమ్ ఎస్ ఎమ్ డిగ్రీలు (అంటే మార్చి పెట్టెం బరు మార్చి) పొందినవారి సితిపరులు కావడంచేత ఉద్యోగాలు చెయ్యవలసిన అవకాశం అంతిగా లేకపోయింది అయితే, నిరుద్యోగ డిపార్టుమెంటులో తలవొక ఉన్నతోద్యోగిగా చలామణి అవుతున్నారు సాధారణంగా నిరుద్యోగడిపార్టుమెంటల్ వారి ఆఫీసులు స్థితుల్లోనే వుంటాయి. మావాళ్లి ఆఫీసుకూడా డిల్లో ప్రదేశంలో వుంది

(6 వ పేజీ చూడుడు)

అలంపూరి పారిస్వత సభిల సందర్శిలు యేర్పాటుచేసిన బాంధవ్యతికి ప్రదర్శకులు శ్రీయుగులు డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు, బూర్గుల రామకృష్ణారావు, మంత్రివాది వెంకటరత్నం, పెండెం సరస్వతీబాయమ్మ, ఇట్టిందల సరస్వతీదేవి, శ్రీమతి డి డి రాజాగారు

# కామత్ పర్వతారోహణ

లెఫ్టినెంట్ యన్. డి జయాల్



కామత్ పర్వతారోహణలో నాల్గవ మకాముమంచి కామత్ శిఖర దృశ్యం

వినోదక్రీడ లన్నిటిలో పర్వతారోహణ ఉల్లాసకరంగాఉంటుంది దైనందిన జీవితబాధ్యతలతో విసికిపోయి వున్న ప్రాణాలకు ఆ చికాకు అంతా భూమిమీదవదిలేసి, గగనపథానికి లేచివున్న పర్వతాన్ని అధిరోహించి దాని శిఖరాగ్రాన్ని అందుకోవటానికి ప్రయత్నించటం కంటే ఉల్లాసకరమైనపనిమరొకటేముంటుంది పర్వతశిఖరాన్ని అధిరోహించి విజయం పొందుతేనూ లేదా అని అక్కడ్లేదు ఆ ప్రయత్నంలోనే యెంతో సార్థకతవుంది

కామత్ పర్వతం టిబెట్ భారతదేశాలసరిహద్దున నాన్‌వాల్ హిమాలయ పర్వతశ్రేణిలోవుంది ఈ శిఖరం ఎత్తు 25 447 అడుగులు భారతసైనికాళ్ళ చీఫ్ ఇంజనీర్ మేజర్ జనరల్ హెచ్ విలియమ్సు ఈ పర్వతాన్ని అధిరోహించటానికి సంకల్పించారు ఆ దళంలో నన్ను కూడా చేరమని ఆహ్వానించారు లోగడ త్రికూల శిఖరాన్ని అధిరోహించినవారిలో నేను కూడా వుండి కొంతఅనుభవం వున్న వాణ్ని కావటంచేత నన్ను ఆహ్వానించటం జరిగింది

కామత్ పర్వతారోహణకు ఏర్పాటు చేసిన దళంలో నేనుకాక యింకా ఏడుగురున్నారు వారిలో రెండు సైనికాళ్ళ ఇంజనీర్లు మిగతావారు మా పితృదేవులు కుమారుడు జయాల్ ఒకడు, రెండవవారు గోర్ఖా దళానికి చెందిన అయిదుగురు కామానుకూలీలను వెంటబెట్టుకుని బయలుదేరాం వాళ్ళ నాయకుడు ఆంగ్ టెన్సింగ్ అతను నాగపర్వతి ప్రాంతంవాడు బాగా అనుభవంవున్నవ్యక్తి

మూడవరోజు ఇంతవరకు అధిరోహించి విజయంపొందిన మహా శిఖరాలలో కామత్ మూడవది తగిన అనుభవం లేని మూడోటి వారు యిలాంటిపనికి పూనుకోవటం అపాయితిప్పు పని అని మాకు తెలుసు ఇంతవరకు యీ శిఖరంమీదికి యెక్కి విజయం పొందింది (1931 లో) స్కిర్దీ దళం ఒక్కటే ఆదళంలో ఒకటైన అర్ యల్ హాల్డ్సువర్తు యిప్పుడు డెహ్రాడూన్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా వున్నారు ఆయన యిచ్చిన ప్రోత్సాహమే మేము ఇంగుకు తెగించటానికి కారణం జూన్ 2 వ తేదిన రూర్కీలో బయలు దేరాం శివాలిక మహారణ్యాం ద్వారా 58 మైళ్లు ప్రయాణంచేసి కోట్ ద్వారం చేరుకున్నాం అది పర్వతశ్రేణి ఆరంభంలోవున్న రైలు స్టేషన్ వాతావరణం కొంచెం ఉష్ణంగావుంది త్వరగా చల్లగావుంటే పర్వతాలమీదికి వడితే బాగుంటుందనే అభిప్రాయ కలిగింది అక్కడనుంచి బస్సులు మాట్లాడుకుని రెండు రోజులు పర్వతాలు మధ్యగా 149 మైళ్లు ప్రయాణంచేసి బర్త్లింగ్ చేరుకున్నాం ఈప్రాంతం సముద్రమట్టానికి 4000 అడుగుల ఎత్తున వుంటుంది కనుమ ధరితాలైన చెట్లలో నుంచి వినిపించుతూన్న కోయిలల మధుర రాగాలూ కన్నులపండువగా వుంటుంది ఈపర్వతప్రాంతం సముద్రమట్టానికి 6 150 అడుగుల యెత్తు ఇక్కడికే పరిసింగ్ అనే భోటియా వృద్ధుడు తటస్థపడ్డాడు నిత్యం అతనే గ్రామంనుంచి మా సామానులు జారీ చేయటానికి తగిన యేర్పాట్లు చేయించి పెడుతానన్నాడు నిత్యం అక్కడి ఇంకా 44 మైళ్ళ దూరం వుంది ఆ గ్రామం వరకూ, టిబెట్ నివాసి అయిన ఒక నిష్కపటాయంతో, 720 రూపాయిలిచ్చి, సామాన్లు జారీ చేయించుకున్నాం

అక్కడినుంచి ఒంటెలమీద ధౌలి గంగ దాటి కొండ మొదటికి (ఉపత్యకమీదికి) చేరుకున్నాం అది మామూలు రాతిప్రదేశం కాదు కొండమీదినుంచి జారిన మంచుతో యేర్పడిన పెద మంచుపలకల దానిమీద జేరాపాతి మకాం వేశాం ఇది సముద్రమట్టానికి 15,500 అడుగుల ఎత్తునవున్న ప్రదేశం

1931 లో స్కిర్దీదళం మకాం వేసింది కూడా యిక్కడే ఆనాడు వారక్కడ పారవేసిన, తుప్పుపట్టిన సీసాలకు డబ్బాలూ ఆపీసూ కొన్ని కనపడినాయి

ఆనాటికి అక్కడ విశ్రాంతి తీసుకున్నాం మర్నాడు తూర్పుగాజయల్ దేర, ఆ మంచు పలకమీదినుంచి నడుస్తూ పర్వతారోహణకు ఉపక్రమించాం 16,500 ఎత్తునవున్న ప్రదేశంలో మంచుపలకకు మధ్యగా యేర్పడిన ఒక యిసుకతిన్నెమీద పర్వతారోహణలో మొదటిమకాం ఏర్పాటు చేసుకున్నాం జూన్ 18 వ తేదీన ఆ యిసుకతిన్నెకు పైగావున్న మంచు గుట్టకు పైగా యెగబాకుతూ తిరిగి ముందుకు సాగాం ఆ పర్వతి పాదపు పన్నలిలోయగా యేర్పడ్డది మా యెడమచేతి వైపున పర్వతం నిట్టనిలువుగా గోడలావుంది ఆ గోడను ఆంటిపెట్టుకుని మంచు పలకలు ఊగిసలాడుతున్నయ్ అవి యేతుణాపైనా పూడి మా పై తివపడే స్థితిలో వున్నయ్ అల్లా కొంతదూరం యెగబాకి 18,200 అడుగుల యెత్తుతరకూ చేరుకుని, మంచు దిబ్బకు మధ్యగావున్న రాతిగుట్టమీద రెండవ మకాం పాతాం మంచుపలకల కొండల మీదినుంచి జారి క్రిందబడ్డ శిలాలు గుట్టూ భయంకరంగా వినపించుతున్నా, మా పై తివపడే ప్రమాదం లేకుండా చూచుకున్నాం అక్కడినుంచి ఒక పరిశోధక దళం ముందు బయలుదేరి సుగమమైన మార్గాన్ని కనిపెట్టాలని తిరువాతి అంతా కలిసి పైకి జూన్ 21వ తేదీన 8 వ మకాం చేరుకున్నాం ఇక్కడియెత్తు 20 500 అడుగులు కామత్ పర్వతారోహణలో అవసరమైన చిక్కుఘట్టమిక్కడే, ఇక్కడినుంచి కామశిఖరాగ్రం అసలు కనుపించకుండా పోతుంది 1000 అడుగుల ఎత్తున నిట్టనిలువుగా మంచుతో కప్పబడివున్న మరొక కొండగుట్ట కామత్ శిఖరం కనుపించకుండా అడ్డునిలిచి వుంటుంది దాన్ని అధిగమించటం దుర్గం గురుదయాల్, జయాల్ యిద్దరూ, ఆ కొండగుట్టను అధిగమించటానికి మార్గాన్ని అన్వేషించటానికి బయలుదేరారు రెండురోజులు నానా తంటాలుపడి ఆ కొండగుట్ట పిడికిట్లోకి నిల్చున్నారు యీ సంతోషానికి అంతులేదు ఆ త్రోవనెంటు కనుపించిన గడ్డకెలూ, త్రాళ్లూచూశి, 1931 లో స్కిర్దాదళం అనుసరించిన మార్గం అదేనని యూడిచేశారు ఆ కొట వెంట క్రొత్త గడ్డకెలుపాతి, బలమైన క్రొత్త తాళ్లుకట్టి పాకాను కూలీలు సహాయలేకగా పైకెక్కటానికి అనువుగా తయారుచేశాం ఆ పర్వతశిఖరం మీద 22,000 అడుగుల ఎత్తున 4 వ మకాం యేర్పాటైంది.

రెండురోజుల క్రితం, భగత్ పతో డవరం చెణికింది అది బరువు చెయ్యటంతో ఆతనికి సహాయం ఒక నాళ్ళను కూడా యిచ్చి, ఆ నాల్గవ మకాంలోనే వుంచి, తక్కిన అందరం ముందుకు అయిదవ మకాముకు బయలుదేరాం అభిగామి శిఖరానికీ కామత్ శిఖరానికీ మధ్యనున్న లోయలో రెండ మకాం యేర్పాటుచేశాం (28 000 అడుగులఎత్తు) అక్కడికి వచ్చేసరికి బాగా యీదురుగాలి ప్రారంభమైంది చుట్టూవున్న పర్వత శిఖరాలన్నీ మంచుతెరలలో మసక మసకబడిపోయినై

అంతివరకూ కాస్త ఎంతో ఉత్సాహంగా జయించగలుమని ధీమాతో వున్నాంగాని, ఆరాత్రితో అదిదుర్లభకార్యమని మాకు తోచిపోయింది అక్కడినుంచి జీవితావసర సామగ్రి పైకితీసుకరటం అసంభవ కార్యంగా తయారైంది

జూన్ 25 తేదీకి వాతావరణం మరింత భయంకరంగా తయారైంది భీభత్సంగా మంచు తుపానురేగి మూడురోజులు మా ఖిన్నుల్ని ఖిన్నుల్ని చేసి పారేస్తోంది ముందు పోయినవారు ముందూ, వెనకవున్నవారు వెనకా ఒకరికి ఒకరు కనుపించకుండా మంచుతెరలు అడ్డంలేచి ఒకరికి ఒకరు కనుపించకుండా పోయారు

26 తేదీ కొంత ఫరవాలేదనిపించింది. దళాలు దళాలుగా బయలుదేరి ముందుకు సాగటానికి ప్రయత్నించి విఫలులయారు ఆరోజు ఊదుకున్నాం మళ్లా మర్నాడు ప్రయత్నించాం తీరా ఒక వంద అడుగులు పైకి పోయామో లేదో, మళ్ళీ వాతావరణం భయంకరంగా తయారైంది అలా 4 రోజులు వృధాగా గడిచిపోయినయి, మాలో ప్రతి ఒక్కరికీ జవసత్వాలు తగ్గిపోయినై

29 తేదీ తిరిగి ప్రయత్నించాం కాని క్రొత్తగా పడ్డ మంచుతో మార్గంఊబిలా తయారై, మనుషులు దూదీపింజలలో దిగబడి పోయినట్లు దిగబడి పోవటం మనకో ప్రయోజనం లేక పోయింది విరామి చేసుకున్నాం

రెండవ మకాం ఖాళీ చేసి క్రిందికి వచ్చాం. 4 వ మకాంలో భగత్

(6వ పేజీ చూడుడు)



కామత్ తూర్పుదిశను వ్యాపించివున్న మంచుపలక మధ్యనున్న రాతిగుట్టలలో వసుంధరల్



విరియబూసిన పూపొదలమధ్య హుమ్మడుతో తిరుగుతున్న "యాక్బస్"— స్వచ్ఛకాశ్మీ చమరీ మృగానికీ పుట్టిన సంకరజాతి జంతువు

శుభవార్త! శుభవార్త!

**26-2-53 తేదిన వస్తున్నది**

నేటి దైనందిన రాజకీయ పరిణామాలలో ఆంధ్రులకు ప్రత్యేక అవసరమును బట్టి

**ఆంధ్రులకు సరికొత్త తెలుగు దినపత్రిక**

# "ప్రజాపత్రిక"

సంపాదకుడు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం

నిర్వాహకులు ప్రజలందోళ్యనముతో జరగుచున్నవి

అన్నిప్రదేశాలలోను డిపాజిట్టుకట్టగల ఏజంట్లుకావలెను

ఇతర వివరములకు:- మేనేజర్, 'ప్రజాపత్రిక', 38 మౌంటురోడ్, మద్రాసు-6



"అందచేత యీ రాజ్యం ప్రజాస్వామ్యమన్నమాటకు రాజ్యంగా వుండాలంటేను, నిరంతరాభివృద్ధి చెందుతూ ముందుకు పోనిపోయే రాజ్యంగా రూపొందాలంటేను, సామాన్య ప్రజలు విధిగా వారి సొమ్ము, నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లకు చెల్లించు పద్ధతి అలవర్చుకోవాలి నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను పొందియుండడం స్వింపు తగిన కారణంగానూ, జాతీయ అలంకరణంగానూ భావించాలి మీరు పేదలైనా సరే, మీ ఆర్జనలో కొంత సొమ్మును రాజ్యప్రభుత్వం గద్ద బాదడం ఉదాత్తమైన కార్యము అలా చేసినటయిన మీ నేషనల్ సేవింగ్సు సర్టిఫికేటు అట్టి ఉదాత్తమైన మీ కార్యమునకు అలంకార చిహ్నము లాంటిది కాగలదు"

సి రాజగోపాలాచారి

మద్రాసు, తిరువాన్మూరు-కొచ్చిన్ మరియు కూర్గురాజ్యములు

**ఫిబ్రవరి 1 నుండి 15 వరకు**

ఒక పక్షము రోజులు

## నేషనల్ సేవింగ్సు

కార్యక్రమములు జరుపుదురు

పూచీతోకూడిన ఈ సెక్యూరిటీలలో ధారాళముగా పెట్టుబడిచేయండి

**నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు**

(సంత్సరమునకు 4 1/6% వంతున 12 సం॥లకు యివ్వగలవి)

**10 సం॥ల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్లు**

(సాలీనా 3¾% వడ్డీ మీకు చెల్లించబడును)

**పోస్టుఆఫీసు సేవింగ్సు బ్యాంకు**

ప్రతిఫలములకు యెట్టి పన్నులు వర్తింపవు

ఇతర వివరములకు

ప్రొవిన్షియల్ నేషనల్ సేవింగ్సు ఆఫీసర్,

"సెట్ మెల్", 38-ఏ, మౌంట్ రోడ్డు,

మద్రాసు - 6 — ఫోను: 86808



**మద్రాసు రేసులు 1952 - 53**

**ఫిబ్రవరి సమావేశము**

మద్రాసు ప్రొవిన్షియల్ వెల్ఫేర్ ఫండ్ దినము

ఆదివారం 1 ఫిబ్రవరి 1953

"చిక్కవరం" బంగారు కప్పు

ఆదివారం 8 ఫిబ్రవరి 1953

"ఆర్ సి టి సి." కప్పు



Government Registered



డి డి మలాం

గుడ్డలకు మరకలకు వెంటనే శమనపరచును చర్మంపగుళ్లు పరుపులు గజ్జి తామర మొదలైన వాటికి ప్రత్యేకమైన చికిత్స

మహాత్మా & కంపెనీ

తోరాపంతో, కలకత్తా 7

డిస్ట్రిబ్యూటర్లు

రాజా మెడికల్ స్టోర్సు,

విజయనగరం పిటి

# రక్తశోధి

బలహీనము నరముల బలహీనము

మొదలగువాటి **Deschiens' syrup**

దేశమన్సు సిరప్పు అను కర్పత్తు

నుపయోగించుడు ఇది ఆరోగ్యము బలము యివ్వ గలిగిన దని 30 000 ముప్పైవేల వైద్యులు వొప్పుకొనియున్నారు

దేశమన్స్ పారిస్ అను మార్కును గమనించుడు

అన్నిచోట్లా లభించును


# చరిత్రకెక్కనికొన్నిఘట్టాలు

## శ్రీ కొత్త భావయ్యచౌదరి

మనదేశచరిత్రను ఆంగ్లేయపాలనారంభములో వ్రాయించుటంవల్లఅపుడు మనదేశములోగల వివిధవాఙ్మయములను బాగుగా శోధింపకపోవుటవల్ల చరిత్రలో చాల ఘట్టాలు వదలివేయబడినది ఈ వ్యాసమున నట్టివి తెలుపుటకై ప్రయత్నించెదను భారతదేశ చరిత్రటూకీగా సైనను రమారమి క్రీస్తుపూర్వము 8 వేల సంవత్సరములనుండి పురాణములలో వ్రాయబడియున్నది గాని దీనిని చరిత్రగా స్వీకరింపక, చరిత్రకారులు వదలివేసినారు 7 గురు మనువులు, వారి క్రింద పాలించిన యనేక రాజుల వృత్తాంతములు చక్కగా పురాణములు నుడువుచున్నవి కొన్ని వేల సంవత్సరాలు ఒకొక్కరే జీవించినట్లు అతిశయోక్తులు వ్రాయబడుటవల్ల వానిని త్రోసివేసినారు ఇక భరతయుద్ధానంతర చరిత్ర మహాభారతములోను, పురాణములలోను బాగుగా వ్రాయబడినది జ్యోతిషశాస్త్రరీత్యా, కలియుగ ప్రారంభము నేటకి 5051వ సంవత్సరములు భారతయుద్ధమునకు పూర్వ మిది 1200 సంవత్సరముల క్రిందట అరంభిమైనది దీనిని మహాభాగవతము బలపరచుచున్నది భారతయుద్ధమైన తరువాత యుధిష్ఠిర కలియుగ మొకటి కృష్ణనిర్యాణముతోఅరంభించిరి అప్పటినుండి ధర్మరాజు, పరీక్షిత్తు, జనమేజయుడు మున్నగు వక్రవర్తులు వరుసగా పాలించిరి హస్తినాపుర రాజ్యములో తర్వాత 26 మంది రాజులు పాలించిరి గాని వారు అంత ప్రసిద్ధులుగారు చివరివాడు క్షేమకుడు యుధిష్ఠిరకలియుగం 1504 సం॥ నాటివాడు అనగా క్రీస్తుపూర్వం 398 సం॥ ప్రాంతీయుడు, ఈ రాజ్యమునకు పోటీగా జరాసంధుని వంశీకుల రాజ్యము మగధలో వృద్ధియయ్యెను ఆ వంశీకులు యుధిష్ఠిరకలి 970 వరకు రాజ్యమేలిరి తర్వాత ఆ రాజ్యమును ప్రద్యోతివంశీకులు రేగురు 138 సం॥లు పాలించిరి పిమ్మట దాని నిశుంనాగుడనువాడు ఆక్రమించి పాలించెను అతని వంశమువారు 36 సం॥లు పాలించిరి ఈ వంశములో శిబింబిసార అజాతశత్రువను రాజులు యుధిష్ఠిర కలి 1250 నుండి 1815 వరకు పాలించిరి ఈ కాలములోనే గౌతమబుద్ధుడు జనించి, 80 సం॥లు జీవించి, 45 సం॥లు మతబోధన ఖండఖండాంతరములకు గూడ వ్యాపింపజేసెను ఈయన కాలము నేటి చరిత్రలో తప్పుగా వ్రాయబడినది యుధిష్ఠిరశకము 1468 ప్రాంతిములో యీ రాజ్యమును మహాపద్ముడనువాడు ఆక్రమించి చక్రవర్తి యయ్యెను ఈతడు, యితని కుమార్లును 100 సం॥లు పాలించిరి ఈతని కాలములో రాజులందరిని చెరలో పెట్టించి, యాచారహీనులుగ జేసినందున, పట్టివారిని వదలిపెట్టిన తర్వాత వారు శూద్రులైనారు- ఇతనితో గల విరోధమువల్ల భాణుక్యుడను మంత్రి యితని పకుటుంబమును నాశనమొనరించి, యితని యంశపుడు కత్తె మురయను ధాని కుమారుడు మౌర్యవంశ్రసుని సింహాసనమెక్కించెను అప్పుడే అలెగ్జాండరు దండయాత్ర వచ్చెను ఆసమయమున వాతనితో పోరి, జయించి, రాజీపడి యాతని కుమార్తెను వివాహమాడి, మౌర్యుడి సింహాసనము నిలుపుకొనెను ఈతనికుమారుడు బిందుసారుడు, ఇతని కుమారుడు అశోకుడును, చక్రవర్తులై మిక్కిలి ప్రసిద్ధవహించిరి వీరి కాలములో చుటుదేశములన్నిటితోను వ్యాపారము బాగుగానుండెను అశోకుడు బౌద్ధమతి మవలంబించి దేశదేశాలకు దానిని వ్యాపింపజేసెను ఈయన అనేక వేల బౌద్ధస్తూపములు నిర్మింపజేసెను ఈయనకు సిరియా రాజగు అంటియోకో, ఈజిప్టు రాజగు తురమాయియ, మసెడోనియా ప్రభువగు అంటిగోనసును, సిరీకోరాజగు మగస్సు, ఎపిరస్ రాజగు అలిక సుందరేశ అలెగాండరును మిత్రులుగానున్నట్లు తన శాసనములలో వ్రాయించెను వారిదేశములలో బౌద్ధమతి ప్రచారముచేయించెను ఈతడు యుధిష్ఠిరకలి 1630 లో నగగా క్రీస్తుపూర్వము 271 సం॥లో పట్టాభిషిక్తుడయ్యెను తర్వాత కళింగరాజు భారవేలుడు క్రీ పూ 185 ప్రాంతమున చక్రవర్తియై మగధరాజ్య మాక్రమించెను మగధరాజ్యమిట్లు ప్రసిద్ధిగా నుండగా, మౌర్యరాజ్యమును గూడ పూర్వభాగమత్వమునకొరకు శాంత్రయము వాచ్చెను మహాపద్ముని కాలము పూర్వమే యాది రిపబ్లికుగా నుండెను గాని క్రీస్తుపూర్వము 457 సం॥లో పదట పాలించుచుండిన శ్రీహర్షుడను చక్రవర్తి ఉత్తర హిందూదేశమంతను జయించి చక్రవర్తియయ్యెను నేపాల రాజు లీయన శకమును 119 సం॥ల వరకును గుర్తించియుండిరి ఈయన పేరే మనదేశ చరిత్రలలో కనబడకపోవుట విచారముగదా ఈయన శకరాజులను పారద్రోలెను ఈయన తర్వాతి కొంతకాలమునకు శకులుమరలి విజృంభించి, దేశమాక్రమించుచుండెగా, ఆంధ్రభృత్యవంశపు రాజులలోని పంతొమ్మిదవ రాజగు శాతకర్ణి యుమౌర్యదేశరాజగు విక్రమార్కుడును కలిసి పారద్రోలిరి గాని విక్రమార్కుడే చక్రవర్తిగా భావింపబడి క్రీస్తుపూర్వము 58 సం॥లో తన పేరిట వొక శకమును స్థాపింపగల్గెను ఇది గూడ నేపాలలో అనులు పందుండెను పంతొమ్మిదవశాతకర్ణి విషయము వాత్స్యాయనుని కామసూత్రములందును, విక్రమార్కుని విషయము కాళిదాసుని జ్యోతిర్వేదాభరణము మొదలగు గ్రంథములందును గలదు ఆ కాలమున విక్రమార్కునికి నవద్ధి 9 మంది పండితులుండెడివారు కాళిదాసు, శంఖు వరరుచి, అమరసింహుడు, క్షపణకుడు, ధన్వంతరి, శేతశేభటు, ఘటకర్పర, వరాహమిహిరుడు అనువారు ఆరితేరిన విద్వాంసులు, పండితక్షిప్తమిశ్రయను కవి మరియొకడు ఈతనిని 70 సం॥లు విక్రమార్కుడు పోషించి కోటి సువర్ణముల నిచ్చెనని వ్రాసుకొన్నాడు రాజతరంగిణియను కాశ్మీరరాజ చరిత్రలో నొక విశేషమున్నది కాశ్మీరరాజ్యముగూడ ఈయనకు లోబడియుండెను ఆ కాలపు కాశ్మీరరాజు సంతతి లేకుండా చనిపోయెను మంత్రులు విక్రమార్కునికి తెలియజేసిరి విక్రమార్కుడు తనవదానుండిన పండితులలో మాతృగుప్తుడనువాని పంపి కాశ్మీరరాజుగా పట్టాభిషేకము చేయవలసినదిగా మంత్రులకు కుత్రర్వ లిచ్చెను ఈ విషయము మాతృగుప్తునికిగూడ ముందుగా తెలియకుండా చేయుట చిత్రము కాళిదాసు మహాకవి కలి 3068 లో నవగా క్రీస్తుపూర్వము 84 సం॥లో జ్యోతిర్వేదాభరణమును విక్రమార్కునికి కృతి నిచ్చెను.

ఈయనవద్ద సామంతులుగా గౌడరాజగు శిక్షకుమారుడు, కర్ణాటపాలకుడగు జయధ్వజుడు, లాటరాజగు విజయవర్మ, కాశ్మీరరాజగు సువందనుడు, సింధురాజగు గోపాలుడు, భిల్లరాజగు వింధ్యబలుడు, యింకా పారశీక రాజొకడు ఉండెడివారని గుణాఢ్యుని బృహత్కథ వివరించుచున్నది ఇది పైశాచీ ప్రాకృతమున వ్రాయబడినది ఇన్ని దృష్టాంతములున్నను, విక్రమార్కుడు చారిత్రక పురుషుడు కాదని పూర్వచరిత్రజ్ఞులు త్రోసివేయుట, వారికి మన వాఙ్మయమునందు పరిచయము గాని, లక్ష్యము గానిలేదనిదృఢపడినది భవిష్యత్ పురాణము దాదాపు 12 శతాబ్ద చివర వ్రాయబడినది దీనిలో విక్రమార్క చరిత్ర చక్కగా వ్రాయబడినది విక్రమార్కుడు 100 సం॥లు పాలించి, 120 సం॥లు జీవించి చనిపోగా, తనిని రాజ్యము 18 స్వతంత్ర రాజ్యములై పోయినట్లు అందు చెప్పబడినది- ఇంద్రప్రస్థము, పాంచాలము, కురుక్షేత్రము కలవాస్తు, అంతర్వేది, బ్రజరాష్ట్రము అజ్మీరు, పరు(రాజపుటానా) ఘూర్జర, మహారష్ట్ర, ద్రావిడ, కళింగ(ఆంధ్రమహా) అంతి ఉదుపం, వంగదేశం, గౌడదేశము, మగధ, కోసల అనునవి ఈ విక్రమార్కుని మంత్రులలో నొకడగు భట్టి పేరుగల ఆంధ్రదేశములోనిప్పటికిని భట్టిప్రోలను గ్రామముండుట గానిని పలుకుబడిని సూచించును విక్రమార్కుని కుమారుడు దేశభక్తుడు 10 సం॥ పాలించిన తర్వాత మౌర్యప్రాంతము రాజు లాక్రమించి 50 సం॥లు పాలించినట్లు కనబడుచున్నది అప్పుడే శకరాజులను మరల ఆంధ్రశాతవాహన రాజులలోని గౌతమీపుత్రశాతకర్ణియు, విక్రమార్కుని మనుమడో మరి మనుమడో అయిన శాలివాహనుడును కడలగొట్టి, మరల శాలివాహనుడు సింధుదేశ చక్రవర్తి యయ్యెను సింధుపతి అవలవరకు వారలను తరిమివేసెను గౌతమీపుత్ర శాతకర్ణి తన శాసనములందు విదేశీయులను శక, యవన, పల్లవ తుషారాటులను పారద్రోలినట్లు వ్రాసెను అప్పటికి విదేశీయులరాజ్యములు సింధుపతి కౌశల బలముగా స్థాపింపబడినందున, సింధుపాటిపోవుటకుశాలివాహనునికి గాని, గౌతమీపుత్రునకు గాని శక్తి కలదు కాలేదు శాలివాహనుడు అయించిన వారిలో శకులు, చీమలు, కార్తాతులు, బాహ్లీకులు, కౌమరూపదేశీయులు, రోమనులు, పారసాంగ్లైక ఖోరసానీయులు ఉన్నట్లు భవిష్యపురాణములో నున్నది శాలివాహనుడు 60 సం॥లు పాలించి చనిపోగా, మరల రాజ్యము ఛిన్నాభిన్నమయ్యెను శకులు మౌర్యదేశ మాక్రమించి యాతడు స్థాపించిన శకమును వారిపేరిట వాడుకొనిరి ఈ శాలివాహనుడు అశ్వమేధయాగము గూడ కొనర్చెనట ఆంధ్రరాజులను, మౌర్యరాజులను అత్యంతి పన్నిపీడులుగా నుండిరి శాలివాహన వాహనుచాలమంది శాలివాహనులు గూడ వాడకొనిరి శాలివాహన రాజులలో ఒకరిద్దరు కొంత కాలము మగధ సామ్రాజ్యమును ఆక్రమించి పాలించిరి గాని మౌర్యరాజులే దానిని నిలుపుకొనిరి మౌర్యరాజ్యము శాలివాహనుని తర్వాత మహాక్షత్రపులను శకరాజులు ఆక్రమించిరి శాతవాహనరాజులు క్రింద పనిచేయుచుండిన గుప్తరాజులు క్రమముగా విజృంభించి, సమయము జూచి యా రాజ్యమును, మౌర్యరాజ్యమును 8 వ శతాబ్దమధ్య ఆక్రమించి చక్రవర్తులైరి మొదటి చంద్రగుప్తుడు శాతవాహనుడగు చంద్రశ్రీని చంపి రాజ్యముగైకొని, మగధలో సింహాసనమెక్కెను క్రమముగా సముద్రగుప్త రెండవ చంద్రగుప్త, స్కందగుప్త కుమారగుప్తుడులు మరల పూర్వసామ్రాజ్యమంతను జయించి చక్రవర్తిత్వము నిల్పుకొనిరి ఈ గుప్తరాజులలో స్కందగుప్త మున్నగువారి కాలములో హూణులను తెగ యొకటి వచ్చి దేశమున వల్లకల్లోల మొనరించెను గాని తరిమివేయబడిరి కొన్ని తరములవఱ్ఱుట గుప్తులను జయించి రాజ్య మాక్రమించిరిగాని వారికాలాన్యము దక్కలేగు గుప్తరాజుల కాలములో పాటలీపుత్రము రాజధానిగా నుండెను మనదేశములో గల చేదిరాజులు భాణుక్యరాజులు పాల రాజులు మొదలగువారు యెవరికివారే సామ్రాజ్యాధిత్యమునకై యా నేక దండయాత్రలు చేయుచుండిరి తుదకు రెండవ శ్రీహర్షుడు క్రీస్తుశకము 606 ప్రాంతమున చక్రవర్తియయ్యెను ఈయన పాలన కాలములో శేహుయన్ సాంగు అను చైనా యాత్రికుడు మనదేశమువచ్చి పాటలీపుత్రము (శ్రీహర్షరాజధాని) న 10 సం॥లు నివశించి మనదేశమును, రాజపాలనమును, ప్రజలను యెంతయో శ్లాఘించుచు గ్రంథములు లభించెను

ఈ రెండవ శ్రీహర్షుడు రాజ్యమునకు రాకపూర్వము చేదిరాజగు శంకరగణుడు కలి 595 A ది ప్రాంతమున చక్రవర్తి యయ్యెను ఈయన తూర్పు పశ్చిమ సముద్రముల మధ్య యధిపతి పని కాపనములందు చెప్పుకొనెను ఛాళుక్య మంగళేశుడు 601 A ది లో నీ వంశములోని బుద్ధరాజును జయించి దేశమాక్రమించెను గాని చివరకు రాజ్యము ప్రభాకరవర్ధనునికి వ్యాధీనమయ్యెను ఈతడు శ్రీహర్షునితండ్రి శ్రీహర్షుని జ్యేష్ఠ సోదరుడు రాజ్యవర్ధనుడు యుద్ధములందు చనిపోవుటచే శ్రీహర్షుడు రాజయ్యెను ఈతని కాలములో ఛాళుక్య రెండవ పులికేశిరాజుతో తరచు యుద్ధములుండెను బాదామిలో ఈతడు పూర్వభాగుడై, శ్రీహర్షుని రాజ్యములోని కొన్ని భాగములను ఆక్రమింపగల్గెను శ్రీహర్షుడందుచే పాటలీపుత్రమునుండి రాజధానిని కనూజికి మార్చుకొనెను

ఈ కాలమునుండి ఆంధ్రదేశము తూర్పు ఛాళుక్య రాజులకు వశమునకు వచ్చెను అందుచే ఆంధ్ర దేశమున వరే చక్రవర్తులైరి మొదటివాడు కుబ్జ విష్ణువర్ధనుడు ఇతడు 624 A ది ప్రాంతీయుడు- ఈ వంశములో దాదాపు 80 మంది పాలించిరి మహాభారతిమును పన్నయభట్టుచే తెలుగున వ్రాయించిన రాజరాజ నరేంద్రుడు 1022-1062 A ది మధ్య పాలించెను ఇంకను ఈ వంశీకులలో ముఖ్యంగా శోళచక్రవర్తి మొదలగు వారు కొలుకు పాలించిరి వీరి రాజ్యము ఆంధ్రదేశమున క్షీణింపజారంభించిన తర్వాత ఆంధ్ర దేశాధీశ్వర బిరుదముతో కాకతి గణపతి దేవచక్రవర్తి పాలించెను పిమ్మట రుద్రమదేవి తర్వాత రెండవ ప్రతాపరుద్రచక్రవర్తి 1328 దాదాపు వరకు పరిపాలించిరి ఈ రాజ్యమును మహ్మదీయులాక్రమింపగనే, విజయనగర మున సింహాసన మేర్పడెను వీరిని గురించి మరియొకవారి తెలుసుకొందుము

## కామత్ పర్వతారోహణ

(5 వ పేజీ తరువాయి)

కాలు వ్రణమై ఎడకటి ప్రమాదాపత్తులో పున్నాడు అతన్ని 8 వ మనుకొనుకు చేర్చుటయే దుర్ఘటమైపోయింది 8 వ మనుకొంలో కొంత చికిత్స చేశాం గాని ప్రయోజనంలేకపోయింది అక్కడనుంచి మనుషుల మీదుగా మోయించి డోలీలో మోయించి, అమితి ప్రయాసమీద కోసీనాథ్ హస్పటలు పశేర్పటానికి ప్రయత్నించాం దురదృష్టవశాత్తు బంపాలో భగవతి చనిపోయాడు ఔత్సాహిక పర్వతారోహకుల దళానికి తమలోని ఒక ఆత్మీయుడు రాలిపోవటం కంటే విషాదాంత ఘట్టం యేముంటుంది?

ఇలాంటి విషాదమూ అపజయమూ సంభవించిన, అందు కొరాని ఆశయశిఖరంగా ఆకాశమధ్యానికి నిలిచి వున్న ఆశిఖరాన్ని అధిరోహించటం లో నే నిజంగా మాకందరికి కొంత సంతృప్తి సంతోషమూ కలిగింది

## హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ పరీక్షలు

మద్రాసు, జనవరి 30: విద్యాశాఖా డైరెక్టరుగారిచే గుర్తింపబడిన పాఠశాలలలో పనిచేయుచున్న లోయరు ఎలిమెంటరీ గ్రేడు, సర్వర్యీ మాంటెసోరీ, కిండర్ గార్డన్‌లలో శిక్షణపొందిన ఉపాధ్యాయులు, టియన్ యల్ సి ఎలిమెంటరీగ్రేడు పరీక్షలకు యిదివరలో హాజరయినను కాకపోయిన న 1953 సం॥ మార్చిలో జరుగు న్న హయ్యర్ లిమెంటరీ గ్రేడు ఎగ్జామినేషన్లకు హాజరుకావచ్చునని మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది పరీక్ష తుమకూరు మొ. కి.

# గాలిమేడ

(5-వ పేజీ తరువాయి)

పనస్వాలు ఆరపాలన్నా, పెళ్లిళ్ళకు 'పంచరత్నాలు' పదివించాలన్నా, సంతర్పణల్లో పడ్డవచేయ్యాలన్నా ముందు మా సిబ్బంది తియారు కావలసిందే అంటే ప్రజాసేవాతత్పరులై తక్కాల్యాదరణలో ముందడుగు వేస్తున్నారన్నమాట! అందు మూలాన, ఊళ్ళో, మా సిబ్బంది కొంతిగౌరవ మర్యాదల్ని సంపాదించుకున్నది

ఇలాంటి పరిస్థితుల్లో, మూటాల్లు తలపెట్టిన నా సన్యాసం ఏమంతి క్రిమి లేకుండా, నిర్విఘ్నంగా కొనసాగవలసిందే! గంటల్లో పనులు పూర్తిచాయి గ్రామంలో మోతుబరి ఆసామీలవద్ద విరాళాలు వసూలు చేశారు అనుకున్న సాయంత్రానికి అంతా సిద్ధంఅయింది

అల్పాహారవిందులో వాలు గురకాలు స్వీట్లు, ఏర్పాటుచేశారు మొత్తంమీద, గ్రామంలో ఘరానా మనుష్యులుకూడా రావడంయూలాన సన్మానం భారీ ఎత్తునజరిగిందంటే అతిశయోక్తికాదు విలువైన కద్దరు ధోతి, పేటువు తత్తరీయం పదివించారు నన్ను గూర్చి కొందరు ఉపన్యసించారు త్వరలో డైరెక్టరు, ప్రొడ్యూసరు, కావాలని ఆశీర్వదించారు అంతికుముందు నన్ను చూచి అవతలకు తప్పుకొని వళ్ళు వాళ్లు కూడా మామీద చిరునవ్వులు విసిరి పారిపోయారు ఆ వాటి కార్యక్రమం, నన్ను మరింతప్రోత్సహించింది

ఇంటివద్ద యిల్లాలుతో చెప్పవలసిన మాటలు చెప్పి, డబ్బు మనిఆర్డరు మూలంగా పంపుతూవుంటానని, ఏలాంటి యిబ్బందీపడవద్దనీ చెప్పాను ఊళ్ళో కూరలమార్కెటు ఎక్కడుందో తెలియని ఇల్లాలు కావడంచేత, నా బొంబాయి ప్రయాణంగూర్చి చెబుతుంటే మూగ సినిమా చూచినట్టుగా, గ్రుడ్లు అప్పగించింది అయితే స్త్రీలకు సహజవాంఛితాలు కొన్నివుంటాయి- ధీర్ఘపరాయిబడ్డి వల్లేప్పుడు-అలాగే ఆవిడ కొన్నివస్తువులు కావాలన్నది మంచిజాకెట్టుగుడ్డలు, రిబ్బనులు, తలఎన్నులు, ఏవేవో చెప్పింది కాదనడం భావ్యం కాదుగనుక, అవన్నీ కొటలాగు తయారుచేశాను అవిచాలక, "ఇంకా ఏవైనా బ్రాత్తిర కాలువుంటే తప్పకతీసుకురండీ"అన్నాది ఓ! అలాగే తెస్తానని ఆమెను తృప్తిపరచాను

పూరీ ప్యాసింజరులో, మా మిత్రుల వీడ్కోలుతో బైలుదేరాను సాయంత్రం వాలుసుగంటలకు ఫలింకంపెనీ చేరుకున్నాను పంచరంగులతో తళతళలాడేబోర్డు కనబడలేదు ప్రయాణసన్నాహంలో బోర్డులోపల పెట్టారేమో అనుకున్నాను లేదా, ఆఫీసు మరోచోటికి మార్చారేమో అనుకున్నాను ఆ బజారంతా గాలించాను ఎక్కడా మా కంపెనీ తాలూకుబోర్డు కనబడలేదు చేతిలో పంచితిప్పు మరి బరువూలేనందున కుబాయాపంగా అటూయిటూ తిరగడానికి వీలుగా వుంది చీకటిపడుతూవుంది నామనస్సులో ఆరాటం, అనుమానం అధికమవుతూవుంది అవతల అయ్యరు హోటలు, ఎక్కడ కిల్లీపాపువున్నాయి వాళ్లు కొంత పరిచయాలు కావడంచేతి, వాళ్లను వివరాలు అడుగుదామనుకున్నాను కాని, ఆత్మాభిమానం ఆ పని చెయ్యడానికి అంగీకరించలేదు

పార్కులో మునిసిపల్ గడియారం ఎనిమిదిగంటలు కొట్టింది ఆకలి దహించేస్తున్నది హోటలుకెళ్లి భోజనం ముగించుకుని, మళ్లా మాఆఫీసు వరండాలో చేరుకున్నాను వీధిలో ఎలెక్ట్రిక్ లైట్లు వెలుగుతున్నాయి ఆ వరండాలో పేడ ప్పుటి ఎరుచుకొని పడుకున్నాను పగలంతా ప్రయాణంవల్ల అలసిపోవడంచేత త్వరగా నిద్రపట్టింది

బాగా తెల్లవారింది ఆరోజు ఆదివారం మా బొంబాయి ప్రయాణం ఆరోజే డైరెక్టరుగారు నిర్ణయించిన శుభదినం అది తెల్లవారితో ఆఫీసుకు డైరెక్టరుగారు, తదితర పరివారం వస్తారని నా అంతరాత్మ చెబుతూవుంది కొంత ధైర్యంచేసి, కాలకృత్యాలు తీర్చుకొని, అయ్యర్ హోటల్లో కాఫీ తీసుకున్నాను సిగరెట్టు కాల్చుకుంటూ ఆఫీసు వరండాలో తైరాయించాను

సిగరెటు పొగతో మేఘాలు నిర్మిస్తున్నాను అవి గాలిలో మెలికలుతిరిగి కొట్టుకుపోతుంటే చూస్తూ అనందిస్తున్నాను మెదడులో భావాల వెల్లువ పొంగిపొర్లుతున్నది. సిగరెట్టు పొగతో పాటు, అవి కూడా ఒక్కొక్కటే రైటికివొచ్చి వాయువులో లీనమైపోతున్నాయి ఒక్కొక్క భావం ఒక్కొక్క అంతస్తుగా నిర్మిస్తున్నాను ఏవో భావాల అంతస్తులతో బహుళాండమైన సౌధాన్ని అనిశాలసౌన్యత జగత్తులో నిర్మించాను ఆకలు, కోర్కెలు, అనేకరంగులతో దక్కగా పెయింటు చేశాను స్వయంపోలకల్పితంగా నిర్మించుకున్న ఆ గాలిమేడలో- నైమరచి విహరిస్తున్నాను

(పరేషం)

లండన్, జనవరి 29: 58 లక్షల పౌన్లు ఖరీదుచేసే 99 రైలు యింజను బాయిలర్లు పప్పులు చేయవలసిందిగా బిలియన్నాలో రష్యన్ల యూజమాన్యం క్రింద వున్న కిరెర్ లోకొమోటివ్ వర్క్స్ అనే ఒక కంపెనీకి భారత ప్రభుత్వం ఆర్డరు ఇచ్చినట్లు తెలియవచ్చింది


**పెద్దాపురం మునిసిపాలిటీ**

**టెండరు నోటీసు**

ఈ దిగువ సామానుల సరఫరా చేయుటకు సీలు చేసిన టెండర్లు 16—2—1953 తేది సాయంకాలము 4 గంటవరకు ఈ దిగువ సంతకము చేసిన వారిచే గాని, వారి డెలిగేటు గారిచే గాని, పెద్దాపురం మునిసిపల్ ఆఫీసులో తీసికొనబడును టెండరు షరతులు, సామానుల పైజాల నిబంధనలు దరఖాస్తుపై సరఫరా చేయబడును

(1) 22 రోజుడ్ కుర్చీలు

టేపు కర్రతో తయారుచేసినవి:-

4 టేబిల్సు; 4 బీరువాలు, 6 స్టూల్సు, 12 బెంచీలు, 2 రికార్డు టేబిల్సు, 2 గ్రాడ్జెట్ రికార్డుకీపులు

(సం) టి హెచ్ రంగారావు,
21-1 53 కమీషనర్,
మునిసిపల్ ఆఫీసు పెద్దాపురం



**కావలెను**

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, పత్రిక వారు, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్టాకిస్టు కావలెను.

| ఊరు | జిల్లా |
|---|---|
| ముమ్మిడివరం | తూ గోదావరి |
| తుని (Tuni) | |
| కమలాపురం | కడప |
| కోదూరు | |
| అమ్మనబ్రోలు | |
| ఉప్పలపాడు | |
| రెంటచింతల | గుంటూరు |
| తాడికొండ | |
| సింగరాయకొండ | నెల్లూరు |

మేనేజరు, ఆంధ్రపత్రిక



కార్తీక్

నిన్నదగులకు ఉమామైపి

గోదావరి రాజమండ్రి



**ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్**

మద్రాసు

**సీజన్ డిపాజిట్లు**

హెడ్ ఆఫీసున్ను మద్రాసు రాష్ట్రములోని బ్రాంచి ఆఫీసులున్ను సీజన్ డిపాజిట్ల క్రింద రు 10 000 లను, అంతకు పైబడిన మొత్తములను 3 నెలల నుండి 6 నెలలవరకు దిగువ వడ్డీరేట్లతో అంగీకరించెదరు

3 & 4 నెలలకు సం॥నకు 2¾% వంతున

5 నెలలకు సం॥నకు 3% వంతున

6 నెలలకు సం॥నకు 3¼% వంతున

(బోర్డు వారి ఉత్తరవుతో)

యన్ గోపాల అయ్యర్,

సెక్రటరీ



**"ఉమా" మామిడిపిందెల నెక్లెస్**

అసలు బంగారు కవరింగు

మన్నిక అనేక సంవత్సరములు

ఉమా గోల్డు కవరింగ్ వర్క్సు,

ఉమా మహాల్ :: మచిలీపట్టణం

**కాసబిన్**

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇదిజలుబు, దగ్గు, ప్రారంభదశలోను ముదిరినను, రొమ్ము పడిశము, న్యూమోనియా, కక్కుబాయిదగ్గు, పుప్పుసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స

బెంగాల్ కెమికల్

కలకత్తా-బొంబాయి-కాన్పూర్

ఏజంట్లు: ఎస్ దేశాయ్ గాండర్ అండ్ కో.,

41, బందరువీధి, మద్రాసు



టెలిగ్రాం: "Privartan"

**రు. 67,500**

రిజిస్టర్డు నం 5025

**అన్ని సరియైన 15 బహుమతులకు పంచిపెట్టబడును**

**అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి**

అంతా సరిగా మన్న ప్రతి అన్సరుకు రు 4 500 లు మొదటి రెండు వరుసలు సరిగా మన్న ప్రతి అన్సరుకు రు 1400 లు మొదటి ఒక వరుస సరిగా మన్న ప్రతి అన్సరుకు రు 125/లు a, b లేక a, c సరిగా మన్న ప్రతి అన్సరుకు రు 20/-

| | | |
|---|---|---|
| a | b | |
| c | | |
| | | |

ఇచ్చిన మూడవ వరసలో 5 నుండి 23 వరకు అంకెలవారి నిలువుగా గాని అడ్డముగా గాని అయిదూలలుగ గాని ఎటు కూడినను మొత్తం 62 వచ్చునట్లు చేయవలెను ఒక సంఖ్య ఒక సారే వాడవలెను

అఖరు బొస్టింగు 17 2 53 తరిగిన 28 2 53

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకు 1/; 4 ఎంట్రీలకు రు 3/ లు 8 ఎంట్రీల ప్రవేశపెట్టు రు 5/ లు

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1953 సం॥ ఫిబ్రవరినెల 8-వ తేదీ ఆదివారము

కథానిక

# గాలిమేడ

శ్రీ పెండెం సూర్యనారాయణరావు

(గత సంచిక తరువాయి)

నోట్లో సిగరెట్టుజారి కాగుండెమీద పడేచుర్రుమన్నది రెండు టాకీస్‌లు చెవులు చిల్లులు పడేటట్లు రొదచేస్తూ నాపైపుకొచ్చాయి అపూర్వ దివ్య సౌధంలో విహరిస్తున్న నేను ఈవెధవ టాకీస్‌ల రొదకు, సిగరెట్టు చుర్రుమనడం మూలాన, అమాంతంగా భూమి మీదకు ఊడిపడవలసి వొచ్చింది

కాలుల్లోనించి యువతులిదరు దిగారు వాళ్లకన్న నేను సమ్మలేక పోయాను ఊహాజగత్తులో నిర్మించుకున్న నా దివ్యభవనంలో విహరింపకుచ్చి, హఠాత్తుగా మానవ జగత్తులోకి దిగుమతి అయిన గంధర్వాంగనలు అని నిర్ణయించుకున్నాను నా మాటలు కళ్ళుకట్టినట్లా వరండాలో చేరుతున్నాయి అన్నిరకాల మూట్ కేసులు అరడజను, కాలుగు బెడ్డింగులు, మూడు ట్రంకులు, రెండు క్యాంపుకాటులు, చిల్లరమల్లర హామ్రగి అంతా రెండు గంపల్లో ప్యాకింగు చెయ్యబడివుంది. మొత్తం జేరీజా పెస్తే చిన్న పర్కసు కంపెనీలాగావుంది ఆ ఆడంగు లిద్దరూ డ్రైవర్లతో ఏదో మాట్లాడారు కాస్సు వెనక్కుతిరిగి వెళ్లిపోయాయి వాళ్ళు వరండాలోకి వొచ్చారు

నేను వకప్రక్కకు కొత్తిగిలి కూచున్నాను వాళ్లు నన్ను చూచారు కాని నన్ను కాటసారిగానో, కాందిశీకుడుగానో తలంచి వుంటారు అందువల్ల నన్ను పలకరించకుండానే, హామాను పరిగ్గా పర్దుకున్నారు రాత్రి రైలు ప్రయాణంలోని అనుభవాలు చెప్పకుంటున్నారు చెరో చెకింగు పరుచుకుని, కాఫీగా కూచున్నారు అప్పటివాళ్ళ సంభాషణ నాకు ప్రస్తుత ప్రసంగంగా తోచింది అసలు వాళ్లు ఎవరో, అగమ్య గోచరంగావుంది వేషభాషలు చూస్తే పక్కా సినిమా తారల్లాగ వున్నారు వాళ్ళని పలకరించే తాహతు నాకు లేకపోయింది ఎవరైనాలుగు లక్షల జీతరాసుల్లో, అత్యల్ప జీతంగా పన్ను జమకట్టివుంటారు పోనీ చొరవ చేసుకుని పలకరిద్దామంటే - 'నా కాస్త పెన్సు! గిట్ అవుట్! విలేజ్‌బ్రూట్!' వుదప్రయోగాలు అయితే అనుర్యాద అనుకున్నాను కాస్త బోనికవట్టేదే అన్నీ వైటబడక పోతాయా అనేధీ మాతో కూచున్నాను

ప్లాస్కుల్లోని కాఫీ కప్పుల్లోపోసుకుంటున్నారు నాజిహ్వాకూడా కొంచెము చెమ్మగిల్లింది జేబులోనుంచి వకతైరూర్కు సిగరెట్టుతీసి వెలిగించాను ఈపారి, వాళ్ల సంభాషణలో కూర్పు వొచ్చింది చెవులు నిక్కించి వినడం ప్రారంభించాను

"నాన్ సెన్సు! తొమ్మిది దాటింది, యింకా ఆఫీసు తియ్యలేదేం?"అన్నది ఒకామె రుసరుసలాడుతూ

"వాళ్లు మాత్రం అన్నీ సద్దుకో వద్దూ!" రెండో ఆమె సమాధానం యిచ్చింది

"పోనీ ప్యూన్‌కూడా రాలేదే? హామాను లోపలకు పట్టదామంటే!'

"మళ్ళా లోపలి కెందుకూ, ఎటూ రైలుకు వెళ్లవలసిందే గనక యిక్కడే వుండనిద్దాం "

"మొన్న డైరెక్టరు వొచ్చినప్పుడు ఫీలింగ్‌ళు వినిపించాడు సంభాషణలు, అవీ బాగానే వున్నాయి "

"ఆరాసింది ఎవరో?

"తినబోతూ రుచి అడగడ మెందుకు? ఇంకా కొంచెం సేపటికి అందరూ వొస్తారు. అతను ఎవరో తెలుసుకుందాంకో!"

ఈ చివరి వాక్యాలు రెండూ నిదే వప్పటికి వాళ్లు కొంచెం పులకరించి తట్టి నన్ను హెచ్చరిక చేసినట్టుంది తప్పకుండా వీళ్లు మన ఫీలింగ్‌లో యాకు చెయ్యడానికి వొచ్చిన తారలని, నిర్ధారణ చేసుకున్నాను ఇక వాళ్ల సంభాషణలో నేనూ కల్పించుకోవలెనని పుబలాట పడ్డాను అపరిచితులైనప్పటికిన్ని, కనీసం రెండు గంటలకాలం వరండా మెట్లు అయినారు గనుక, వాళ్లను పలకరించడంలో గాని, పరామర్శించడంలోగాని, తప్పేమీ వుండదని నమ్మక కలిగిందు కున్నాను

"తినబో వూరండీ?" అన్నాను ధైర్యంచేసి

"నూరి రాజమండ్రి," అన్నది వకామె.

రెండో ఆమె వకాల్లా యిచ్చిన ముద్దాయిలాగా చూస్తూ వూరుకుంది

"తమరేం పనిమీద వొచ్చారు?" అని మళ్లా ప్రశ్నించాను

"మేం సినిమా యాక్టర్లం ఫీలింగ్ తియ్యడాని కొస్తున్నాం ఈ బంగళా మా ఆఫీసు" అన్నది ఆమె తన సుందరమైన రెండు కళ్లూ త్రిప్పుతూ

"మిమ్మల్ని ఈ కంపెనీవాళ్లు బుక్ చేశారన్న మాట!'

"అంతేకాదు కంపెనీ తాలూకు పేర్లుకొని, పెట్టుబడికూడా పెటాం "

"ఇప్పుడెందు కొచ్చారు?"

"ఇవ్వాళ, అందరం యిక్కడికి కలుసుకొని, బొంబాయి వకదాము డైరెక్టరుగారు స్వయంగా వుత్తరం కూడా రాశారు" అంటూ చేతులో వున్న ప్లాస్టిక్ పర్సులోంచి వుత్తరం వకటి బైటికి తీసింది

ఇంతలో పార్కు గడియారం పన్నెండు కొట్టింది ఆ గడియారం గంటలు కొడుతూవుంటే నా గుండె మీద పమ్మెట దెబ్బల్లాగా వున్నాయి అందరికీ భోజనం జ్ఞాపకం అయింది

రెండోఆమె చేతి గడియారం చూచి, పన్నెండు అయితే మరి భోజనం సంగతి ఆలోచించకుండా కాళ్ళానీ ఏమిటమ్మా"- అని నా వైపు చురచురా చూసింది ఆ మాటల్లో కొంచెం తనం, ధ్వోతకమైంది నా నాటకంలో నేను పృష్ఠించిన వక పాత్రను జ్ఞప్తికి తెచ్చింది నిజమైన డైరెక్టరైతే ఆ పాత్రకి ఈమెను బుక్ చెయ్యాలి అనుకున్నాను

వాళ్లెదుటే యిప్పుడు అర్థమైంది వాళ్ళతో యిక లేచుగ్గా వుండడం భావ్యంకాదని, కాస్త చొరవ చేసుకుంటానని పించింది నా నిజ స్వరూపాన్ని బైటపెట్టే తరుణం వొచ్చింది కనుక ఈ ఫీలింగ్ కంపెనీకి, నాకుగల సంబంధం యాబత్తూ చెప్పి వేశాను మొట్టమొదట్లో నన్ను టూకీ చేరగా మన సంభాషణా ఫలితంగా - తాము యాక్టు చెయ్యబోయే ఫీలింగ రచయితగా ఆమోదించారు వాళ్లే ఆమోదముద్ర పొందడానికి కృతార్థాది అవస్థ పడవలసి వచ్చింది కథలోని కొన్ని ప్లాట్లు వగైరా చెప్పాను పూర్తిగా నన్ను విశ్వసించారు

వాళ్లకు ఈ కంపెనీతో గల లావాదేవీలు చెప్పారు వాళ్లది రాజమండ్రిలో మెరకవీధి అనీ, నాటకాల్లో చిల్లర వేషాలు వేస్తూ వుండేవాళ్లనీ, కొంతకాలం నుంచి డైరెక్టరుగారితో పరిచయం వుందనీ, వాళ్లను అమాంతంగా తారలను చెయ్యబోతున్నందుకు, కంపెనీలో నటాలు తీసుకోవలసిందనీ, కోరినందువల్ల, ఆయన్ను నమ్మి మెరకవీధిలో వుండే రెండు మేడలూ అమ్మి, చెరి యిరవై వేలూ, పెటి పేర్లు కొన్నామనీ, క్లుప్తంగా, సూత్రప్రాయంగా అన్నారు అదీగాక, ఇక సినిమా ప్లాటులైన తర్వాతి, ఈ కొంపల్లో వుండబోతున్నామా - సుత్రాసులూనో, కొంపయిలూనో, మంచిమహల్ కట్టుకొందామనుకున్నారట!

నిజానికి, వాళ్ల కళ్లముందు విధి నాటకాల్లో వాళ్లు వేయించుకున్న వేషధారిణులు పోర్లు, పైగా ప్రాడ్యూసర్లు అవుతున్న సందర్భాలు కూడా చెప్పారు ఈ మాటలు వినేటప్పటికి కారులు కొనడానికి వీళ్లు చేసిన, చెయ్యబోతున్న త్యాగం, అర్థమైపోతూంటాలు అవగాహన చేసుకున్నాను

నిజానికి, వాళ్ల కళ్లముందు విధి నాటకాల్లో వాళ్లు వేయించుకున్న వేషధారిణులు పోర్లు, పైగా ప్రాడ్యూసర్లు అవుతున్న సందర్భాలు కూడా చెప్పారు ఈ మాటలు వినేటప్పటికి కారులు కొనడానికి వీళ్లు చేసిన, చెయ్యబోతున్న త్యాగం, అర్థమైపోతూంటాలు అవగాహన చేసుకున్నాను

వాళ్లక